# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 16 డిసెంబరు, 2025 | పేజీలు : 08


## మూడో విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు




# మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ స్బింది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్నికల సాదారణ పరిశీలకులు కార్తిక్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని జిల్లా చాంబర్లో నిబందనలను అనుసరిస్తూ ర్యాండ మైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం ఆయిన వాటిని మినహాయిస్తూ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబందించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రెసైడింగ్ అధికారులు ఓపిలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. అదే విదంగా మైక్రో అబ్జర్వర్లను ర్యాండమేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ,పవర్ నోడల్ అధికారి డిఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడపటం
# క్షేమం కాదు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా మీకు, మీ కుటుంబానికి క్షేమకరం కాదని వరంగల్ పోలీస్ కమిషనర్ హితవు చేసారు. మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలతో తరువాయి 2లో



కాళేశ్వరం ఆలయంలో ఉత్తర పీఠాధిపతుల
# ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరం క్షేత్రంలో సోమవారం ఉత్తర భారతంలోని పలు ప్రాంతాల పీఠాలు, మఠాలు, ఆశ్రమాలకు చెందిన పీఠాధిపతులు, సాధువులు, సన్యాసులు, శిష్యుల బృందం పర్యటించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి పరిక్రమణలో భాగంగా ఉత్తరప్రదేశ్ లోని బృందావన్ కు చెందిన మలుక్ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రాజేంద్ర దాస్ జీ ఆధ్వర్యంలో ఆయా పీఠాలు,మఠాలు, ఆశ్రమాలకు చెందిన సుమారు 600 మంది పీఠాధిపతులు, సాధువులు, శిష్యుల బృందం ఆదివారం రాత్రి కాళేశ్వరం క్షేత్రానికి చేరుకోగా వీరి కోసం ఆలయ వర్గాలు ప్రత్యేక వసతిగృహాల్లో బస ఏర్పాటు చేశారు. మరుసటి రోజు సోమవారం పీఠాల బృందం వేకువజామున త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి అనంతరం కాళేశ్వరం ఆలయానికి చేరుకున్న శ్రీ రాజేంద్ర దాస్ బృందానికి ఆలయ ప్రధాన రాజగోపురం వద్ద ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక అభిషేక తరువాయి 2లో

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే
# కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
ఎంపిడిఒపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్



2 లో





# వల్లభాయ్ పటేల్‌కు ఎమ్మెల్యే నాయిని నివాళి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లబాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్ లో పటేల్ చిత్రపటానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశం చీలిపోయే పరిస్థితుల్లో,562 సంస్థానాలను ఒకే భారతదేశంగా ఏకం చేసిన మహానేత సర్దార్ పటేల్ అని, దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చూపిన దృఢ సంకల్పం ఈ రోజుకీ మనకు మార్గదర్శకం అని, దేశం ముందు – వ్యక్తి తర్వాత అనే సిద్ధాంతంతో జాతి నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడన్నారు.నిర్ణయాలలో దృఢత్వం, పాలనలో క్రమశిక్షణ, దేశంపై అపారమైన ప్రేమ సర్దార్ పటేల్ వ్యక్తిత్వానికి చిరస్థాయిగా నిలిచిన లక్షణాలు.పార్టీలకు, ప్రాంతాలకు, మతాలకు అతీతంగా దేశం ముందుకు సాగాలంటే అందరం కలసి నడవాలన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ప్రజా సేవ, దేశ నిర్మాణం, ఐక్యత కోసం మన వంతు బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని పిలుపునిస్తున్నానని,సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు అర్పిస్తున్నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాపక్షం/కన్నాయిగూడెం:3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. సోమవారం వెంకటాపురం, వాజేడు, ఎంపిడిఓ కార్యాలయాల్లో, కన్నాయిగూడెం రైతు వేదికలో వేరు వేరుగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేకాధికారి, తహసీల్దారు, ఎంపిడిఓ, ఎంపిఓ, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండలాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు. అధికారులు ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, అధికారులు విధులకు గైర్హజరైతే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తయిన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా సీల్ వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ద్వారా మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అని పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్ల లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియజేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియజేస్తూ ఎన్నికల సంఘానికి తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామాభివృద్ధి కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, మండలాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల సర్పంచ్‌లు వీరే

ప్రజాపక్షం/బచ్చన్నపేట: బచ్చన్నపేట మండల సర్పంచ్‌ల జాబితాను అధికారులు విడుదల చేశారు. ఆలీం పూర్ పొకాల నాగలక్ష్మి (బీఆర్ ఎస్), కొడవటూర్ నీల కవిత (బీఆర్ఎస్), బసిరెడ్డిపల్లి నల్ల సిద్ధి నర్సమ్మ (కాంగ్రెస్), మన్‌సాన్‌పల్లి గీస సందీప్ (బీజేపి), లింగంపల్లి మద్దికుంట రాధ (బీఆర్ఎస్), నాగిరెడ్డిపల్లి బంగారు రవికుమార్ (బీఆర్ఎస్), గోపాల్ నగర్ పేరబోయిన కళ్యాణి (బీఆర్ఎస్), కట్కూర్ బల్లు రవికుమార్ (కాంగ్రెస్), చిన్నరామన్‌చర్ల ఎండీ ఆజాం (బీఆర్ఎస్), నారాయణపూర్ పరిదె స్వప్న (కాంగ్రెస్), బండనాగారం ఇజ్జగిరి రాములు (కాంగ్రెస్), లక్ష్మాపూర్ నూకల కల్పన (బీఆర్ఎస్), సాల్వాపూర్ మిద్దెల శ్రీధర్‌గౌడ్ (బీఆర్ఎస్), దబ్బగుంటపల్లి కొంత చంద్రకళ (బీఆర్ఎస్), బోనకొల్లూరు చిక్కుడు కల్పన (కాంగ్రెస్), నక్కవానిగూడెం పోతుల వెంకటేష్ (బీఆర్ఎస్), వీఎస్ఆర్ నగర్ గొడుగు రేణుక (కాంగ్రెస్), కోడూరు స్వర్ణలత (బీఆర్ఎస్ ), కేశిరెడ్డిపల్లి రవి కుమార్ (బీఆర్ ఎస్), తమ్మడపల్లి బేజాది సిద్దులు (బీజేపి), ఇటికాల పల్లి జేరిపోతుల రాజు (కాంగ్రెస్), పడమటి కేశవాపూర్ ఎర్రోళ్ల విజయ (బీఆర్ఎస్), గంగాపూర్ జిల్లెల్ల బాస్కర్ రెడ్డి (బీఆర్ఎస్), బచ్చన్నపేట అల్వాల నర్సింగరావు (కాంగ్రెస్), పోచన్నపేట ఎండీ ఫిరోజ్ (బీఆర్ఎస్), రామచంద్రాపూర్ వినోద్‌రెడ్డి (స్వతంత్ర) ఏకగ్రీవం.

# కాళేశ్వరం ఆలయంలో ఉత్తర పీఠాధిపతుల ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

పూజలు నిర్వహించారు. అనంతరం వారికి మహా ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కాటారం డిఎస్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు పీఠాధిపతుల బృందానికి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి,ఆలయసిబ్బంది,స్థానికులు,పాల్గొన్నారు.

# ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రజాపక్షం/భూపాలపల్లి:ఈ నెల 17న జరగనున్న మూడో విడత ఎన్నికల నిర్వహణకు కాటారం సబ్ డివిజన్‌లోని మహాదేవపూర్, కొయ్యూరు, కాటారం, ముత్తారం మండలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మంగళవారం సైలెంట్ పీరియడ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం,లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందన్నారు.పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడటం నిషేధమన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లకు వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడపటం క్షేమం కాదు

(మొదటి పేజీ తరువాయి)

పాటు, ఈ ప్రమాదాల కారణంగా ఇరువైపు కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా రోడ్డు ప్రమాదాల కారణంగా క్షతగాత్రులుగా మారటం,మరి కొద్ది మంది అంగవైకల్యంతో ఎంతో మంది వాహనదారులు, సాధరణ ప్రజలు జీవన పోరాటం చేస్తున్నారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోబడుతోందని, ఇందుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతోందని, ఈ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేయడం చేయడంతో పాటు వారిని కోర్టులో హాజర్‌పర్చడం ద్వారా న్యాయమూర్తి వారికి జైలు శిక్ష లేదా జరిమానా విధించబడుతోందని,రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీసులు గత వారం ట్రై సిటి పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నమోదైన మొత్తం 437 కేసుల్లో కోర్టు రూ. 1,58,200 రూపాయల జరిమానా విధించడగా, 24 మంది కోర్టు జైలు శిక్ష విధించడం జరిగింది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో నమోదైన 158 కేసుల్లో 14 మంది జైలు శిక్ష విధించగా, రూ. 72,900 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఇదే విధంగా కాజీపేట పరిధిలో 142 కేసుల్లో 9మందికి జైలు శిక్ష, మిగితా కేసుల్లో రూ. 79,500 జరిమానా, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 137 కేసులకు గాను రూ. 5,800 జరిమానాతో పాటు ఒక్కరి మాత్రమే జైలు శిక్ష విధించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఇకనైనా వాహనదారులు తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకోని మద్యం సేవించి వాహనం నడపోద్దని, ఇలాంటి చర్యలకు పాల్పడితే జైలు జీవితం తప్పదని పోలీస్ కమిషనర్ వాహనదారులనే హెచ్చరించారు.

**పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 17వ తారీకును వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్‌సి. ఆర్.పిసి 163ప్రకారం(144 సెక్షన్) ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు అనగా 16తారీఖు ఉదయం 6 గంటల నుండి 17తారీకు రాత్రి 8 వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.

# మూడో విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/భూపాలపల్లి :3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి 3వ విడత గ్రామ పంచాయతి ఎన్నికలు జరుగనున్న కాటారం, మల్హర్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల రెవెన్యూ, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 3వ విడత నిర్వహణలో భాగంగా 16న పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 17న పోలింగ్, 2 గంటల తదుపరి ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. మొదటి, రెండవ విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారని భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదే స్ఫూర్తితో 3వ విడత జరుగనున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బంది 16వ తేదీ ఉదయం 10 గంటల వరకు మెటీరియల్ పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి పరిశీలన అనంతరం కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17న జరుగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 17న ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, తదుపరి మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ బాలకృష్ణ, నాలుగు మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/వాజేడు:3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆదేశించారు.సోమవారం వాజేడు, ఎంపీడీవో కార్యాలయాల్లో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు.అధికారులు ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, అధికారులు విధులకు గైహాజరైతే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు.సమస్యాత్మక మైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాల లో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ద్వారా మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూఎలాంటిప్రలోభాలకు గురికాకుండా గ్రామాభివృద్ధి కోసంతమఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు.

**ఎంపిడిఒపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్**

ఇటీవల నామినేషన్ల విషయంలో ఎన్నికల సిబ్బందికి భోజనాలు ఖర్చులకు సంబంధించిన నగదును పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వకుండా ఉందని కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో విజయ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టాల్సిన నగదు విత్ డ్రా చేయకుండా నిర్లక్ష్యం ఎందుకు ప్రదర్శించారని మండిపడ్డారు. అనంతరం జడ్పీహెచ్ ఎస్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మండల మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ , ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు, ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ కుమారస్వామి, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను సమీక్షించిన డిఇఒ



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్:** ఈనెల 18 నుండి 20 వరకు హనుమకొండ విద్యానగర్ లోని సెయింట్ పీటర్స్ ఎడ్యు స్కూల్లో (టీవీ టవర్ దగ్గర) నిర్వహిస్తున్న హనుమకొండ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ సమీక్షించారు. సైన్స్ ఫెయిర్ ను విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాటు చేసిన వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు,మెంబర్ల ను ఉద్దేశించి సైన్స్ ఫెయిర్ జరిగే సెయింట్ పీటర్స్ ఎడ్యు స్కూల్లో జిల్లా సైన్స్ అధికారి ఎన్.శ్రీనివాస స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ నిర్వహణకు సమయం తక్కువగా ఉన్నా ,ఎన్నికల విధుల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తలమునకలై ఉన్నా కూడా వివిధ కమిటీల ఆధ్వర్యంలో తమకు కేటాయించిన విధులు నిర్వహించి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి ఎక్కువమంది విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ను సందర్శించేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వివిధ పాఠశాలల నుండి విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు తీసుకువచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. 19వ తారీకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు హనుమకొండ, హసన్ పర్తి, ఆత్మకూరు మండలాల పాఠశాల విద్యార్థులను, అదేరోజు మధ్యాహ్నం 1.30 నుండి సాయంత్రం 4:30 వరకు పరకాల, శాయంపేట, భీమదేవరపల్లి, వేలేరు మండలాల విద్యార్థులను, 20వ తారీకు శనివారం ఉదయం 9:30 నుండి 1:00 వరకు కమలాపురం, ఎలక తుర్తి, నడికుడ మండలాల విద్యార్థులను, అదే రోజు మధ్యాహ్నం 1:30 నుండి 4:30 వరకు దామెర, ధర్మసాగర్, కాజీపేట, ఐనవోలు మండలాల విద్యార్థులను జిల్లా సైన్స్ ఫెయిర్ సందర్శనకు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల అధినేత నారాయణరెడ్డి, వడుప్సా ప్రతినిధులతో పాటు హనుమకొండ ఎంఈఓ నెహ్రూ నాయక్, హసన్ పర్తి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, కాజీపేట ఎంఈఓ మనోజ్ కుమార్, సీఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సైన్స్ ఫెయిర్ జరగనున్న సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల భవనాలను పరిశీలించారు.

## తపస్ జిల్లా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/తొర్రూరు:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో సోమవారం జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తపస్ మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జంజిరాల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుడిబోయిన గోపికృష్ణలను ఏక్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకపల్లి పెంటయ్య, పింగిలి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్, వార్డు సభ్యులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల జరిగిన మొదటి విడుత గ్రామ పంచాయితి ఎన్నికలలో మండలంలోని కన్నయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టి అభ్యర్థి లోనె అంజమ్మ, వార్డు సభ్యులంతా కలిసి సోమవారం కాంగ్రెస్ జిల్లా యువజన నాయకుడు లోనె శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో హన్మకొండలోని మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కడియం ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కడియం నూతన సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో కాంగ్రెస్ సునామీ: 32 స్థానాల్లో 21 గెలుపు

**ప్రజాపక్షం/సంగెం:**మండలం స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు సంగెం మండలంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని మరియు బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బను సూచిస్తున్నాయి. మండలంలోని మొత్తం 32 స్థానాల్లో, కాంగ్రెస్ పార్టీ ఏకంగా 21 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది.

**కాంగ్రెస్ ఆధిపత్యం:**

కాంగ్రెస్ పార్టీ 21 స్థానాల్లో విజయం సాధించింది. ఇందులో పెద్దతండా మరియు గాంధీనగర్ గ్రామాల్లో రెండు ఏకగ్రీవాలు కూడా ఉన్నాయి. ఈ స్పష్టమైన విజయం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్ పట్ల బలమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది.

**బిఆర్ఎస్ పతనం:**

గతంలో మండలంలో బలంగా ఉన్న బీఆర్ఎస్ (తెరాస) పార్టీ కేవలం 10 స్థానాలకు పరిమితమైంది. ఇది గత వైభవాన్ని కోల్పోయి, స్థానిక స్థాయిలో ప్రజాదరణ తగ్గినట్లు సూచిస్తుంది.

**బిజెపి ఉనికి:**

ఎలుగురు రంగంపేట గ్రామంలో బీజేపీ అభ్యర్థి బెజంకి శేషాద్రి గెలుపొందడం ద్వారా, కమలం పార్టీ ఒక స్థానం దక్కించుకుంది.

మండలంలో దాదాపు 65 శాతం స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడం, రాబోయే రాజకీయ పరిణామాలకు సూచికగా నిలుస్తోంది.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన కుర్చపల్లి గ్రామ సర్పంచ్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల జరిగిన మొదటి విడుత గ్రామ పంచాయితీ ఎన్నికలలో మండలంలోని కుర్చపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి బైకాని రాజు, వార్డు సభ్యులంతా కలిసి సోమవారం హన్మకొండలోని మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కడియం ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పస్రా పంచాయతీ ఎన్నికలలో నైతిక విజయం మాదే

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**పస్రాగ్రామ పంచాయతీ ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు చూడని కొత్త కోణాలు ఈ ఎన్నికలలో చూడాల్సి వచ్చిందని మా ఓటమికి కారణం కూడా అదే అని మేము రెండవ స్థానంలో నిలిచినా నైతిక విజయం మాదేనని సీపీఎం ములుగు జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ అన్నారు పస్రా లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పలు అంశాలను ప్రస్తావనకు తీసుకవచ్చారు ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గతంలో ఏ అధికార పార్టీ మంత్రి చేయని ప్రచారం ఆ ప్రచార శైలీ ప్రస్తుత మంత్రి చేయడం కాస్త ఆశ్చర్యం కలిగించిందని అన్నారు వార్డు స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్లను మభ్యపెట్టిన విధానం వారి గందరగోళ అనిశ్చితికి నిదర్శనం అన్నారు ఓట్లు దక్కించుకోవడానికి చేసే ప్రయత్నాలు ఆ దారిలో మారుతున్న విధానాలు ప్రజాస్వామ్య పంథాకి విరుద్ధమే ప్రజలను బెదిరించడం మాత్రం కొంత విస్మయానికి గురిచేసిందని ఇది భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతమని అన్నారు సీపీఎం పార్టీ గెలుపును ముందుగానే అంచనా వేసి దానిని అడ్డుకోవడానికి చేసిన ప్రతి ప్రయత్నం కూడా ఓటమి భయంలో నుంచే పుట్టిందని ఆయన అన్నారు అంతిమంగా ఈ పోటీ పేదలకు ధనికులకు పోరాటానికి స్వార్ధానికి మధ్య పోటి అన్నారు ఓట్ల చోరీ రోజుకు పెరుగుతున్న క్రమంలో పోలింగ్ బూతులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం అలాగే గతంలో ఎప్పుడు లేని విధంగా ఓట్ల లెక్కింపు కోసం అభ్యర్థి లేదా ఏజెంట్ లలో ఒకరినే కౌంటింగ్ హాల్ లోపలికి పంపిస్తామనడం కూడా పలు సందేహాలకు ఊతమిచ్చిందని అన్నారు అలాగే సీపీఎం అభ్యర్థి గెలుపు కాంకించి ఓటు వేసిన గ్రామ పెద్దలు మహిళలు యువకులకు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యావాధాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ళ చిట్టిబాబు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగారాజు ముమ్మడి ఉపేంద్రచారీ తీగల సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్‌గా విశాల్



**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్‌గా బీజేపీ మండల ఉపాధ్యక్షులు సిరిపాటి విశాల్ ఎన్నికయ్యారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ముద్దం సునితా వీరారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో సిరిపాటి విశాల్‌ను ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ తొర్రూరు రూరల్ మండల అధ్యక్షులు గట్టు రాంబాబు, బీజేపీ శ్రేణులు నూతనంగా గెలుపొందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా సురేశ్, పురాణపు బూబాబ, మహేశ్, గంధం యాకమ్మ, గంధం సైదులు, కిన్నెర రాజ్ కుమార్, కిన్నెర శ్రీనివాస్, కిన్నెర శివాజీ, సిరిపాటి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్‌గా ఎన్నికైన పర్వత సుమన్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల జరిగిన మొదటి విడుత గ్రామ పంచాయితి ఎన్నికలో మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో 5వ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ అభ్యర్థి పర్వత సుమన్ గెలుపొందారు. గ్రామంలో మొత్తం 8 వార్డు సభ్యులు ఉండగా, ఇద్దరు వార్డు సభ్యులు మినహా, ఐదుగురు కాంగ్రెస్ వార్డు సభ్యులు అంతా కలిసి పర్వత సుమన్‌ను ఉప సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతో, సర్పంచ్, వార్డు సభ్యులందరితో పాటు గ్రామస్థుల సహకారంతో తన శక్తి వంచన లేకుండా గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గ్రామ పంచాయితి సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టి సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని పుష్పలీల నాగయ్య గెలుపుకోరుతూ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే కత్తెర గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఏఎంసీ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, గ్రామ పార్టి అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి ఉపసర్పంచ్‌గా ద్యావర యాకయ్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలో ని కమ్యూనిటీ హాల్‌లో భవనంలో సోమవారం రఘునాథపల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా 4వ వార్డు సభ్యుడు ద్యావర యాకయ్యను వార్డు సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మె ల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కొత్తపల్లి సర్పంచ్‌కు సన్మానం:మాజీ డిప్యూటీ స్పీకర్



**ప్రజాపక్షం/పాపన్నపేట:**కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కుమ్మరి పద్మ జగన్, వార్డ్ సభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సన్మానించారు. సోమవారం హైదరాబాద్ కొంపల్లిలో పద్మాదేవేందర్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ కుమ్మరి పద్మ జగన్, ఉప సర్పంచ్ వంకిడి రాము, వార్డ్ సభ్యులు మద్దెల భూమేష్, చాకలి కిష్టవ్వ, సాయిరి రామక్రిష్ణ, భీమరి నవనీత, బోయిని సుజాత, గుడ్డింగారి దుర్గయ్యలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలవడం ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని నూతనంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు సూచించారు. పదవి కాలంలో ఉన్నంతకాలం ప్రజలకు చేసిన సేవలే శాశ్వతంగా గుర్తుండి పోతాయన్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేటమండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప ఆలయ ఆవరణలో గదస్వామి బజార్ నరేష్ గౌడ్, అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్, వీరమల్లు బాలకృష్ణ, యాద గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజన సంకీర్తనలతో గ్రామంలో కొత్త శోభ సంతరించుకుంది. ఈ పడిపూజ మహోత్సవానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాతులయ్యారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ పదిమందితో మొదలైన అయ్యప్ప స్వామి మాలాధారణ నేడు 50 మంది స్వామి మాల ధారణ వేసుకోవడం జరిగిందని, అతి త్వరలో దాతలు మరియు గ్రామస్తుల సహకారంతో ఆలయ నిర్మాణానికి కంకణ బద్ధులమవుతామని తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట, నస్కల్, కల్వకుంట, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కీసర వెంకటేష్



**ప్రజాపక్షం/గజ్వేల్:**వర్గల్ మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కీసర వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు నాచగిరి శివారులోని ఓ విశ్రాంతి భవనంలో సమావేశమయ్యారు. ఈ మేరకు ఆయా గ్రామాల సర్పంచులు వెంకటేష్ కు మద్దతు పలకగా, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. అనంతరం కీసర వెంకటేష్ మాట్లాడుతూ, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మంత్రి వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంక్షారెడ్డిల సహకారంతో నిధుల మంజూరీకి కృషి చేయనున్నట్లు స్పష్టం చేశారు. త్వరలోనే మంత్రి వివేక్ ను కలిసి ఆయా గ్రామాలలలో నెలకొన్న సమస్యలను దృష్టికి తేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు సాయి గౌడ్, నేతలు ప్రభుదాస్ గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు విద్యార్థులు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**గుండ్రాతిమడుగు జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని మారగాని శరణ్య బాస్కెట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కె.జానయ్య శరణ్య గత నవంబర్ నెల 28,29,30 లలో రంగారెడ్డి లో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలో అత్యంత ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 19 వ తేదీ నుండి మధ్య ప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో మారగాని శరణ్య పాల్గొని ఆడుతున్నట్లు హెచ్ఎం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో కూడా రాణించాలని శరణ్యను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఎం సూచించారు. క్రీడల్లో విద్యార్థులను తీర్చిదిద్దిన పిజికల్ డైరెక్టర్ పిల్లి కమల్ కిషోర్ ను హెచ్ఎం అభినందించారు. అలాగే ఉపాధ్యాయ బృందం భద్రూ,యాదగిరి, మహేశ్,సురేష్, రమా, శ్రీధర్,రాంసింగ్, బాబు,శోభారాణి, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/వెల్దుర్తి:**గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో దశ నిర్వహణలో భాగంగా సోమవారం రోజు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి వెల్దుర్తి, మాసాయిపేట మండలాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి, ఎన్నికల నిర్వహణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అధికారులుసిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, సిబ్బంది హాజరు, శాంతిభద్రతల అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరగాలంటే ప్రతి ఒక్కరు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆర్‌డిఓజయ చంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహాసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓఎంపిఒ అధికారులుపాల్గొన్నారు.

## మూడవ విడత స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** డిసెంబర్ 17 న మూడవ విడత స్థానిక ఎన్నికలో భాగంగా ఎన్నికల విధులకు హాజరవుతున్న సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చిన జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్‌రావు మాట్లాడుతూ జిల్లాలో నారాయణఖేడ్ ,కంగ్టి, కల్హేర్, మనూర్, సిర్గాపూర్, సిర్గాపూర్, నాగల్‌గిద్ద నిజాంపేట్, న్యాల్కల్, మొత్తం 8 మండలాలో 234 గ్రామ పంచాయతీలకు గాను 27 ఏకగ్రీవం కాగా 207 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేసినట్లు అదనపు ఎస్పీ వివరించారు. మూడవ విడత ఎన్నికలు జరగనున్న మండలాలలో గల సమాస్యాత్మక సెన్సిటివ్, పోలింగ్ కేంద్రానలు గురించి నిఘా కటుదిట్టం చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన హిస్టరీ షీట్‌గల 1583 మందిని సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయడం జరిగింది. జిల్లా ప్రజలు ఏలాంటి అభద్రతా భావానికి లోనుకాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఎన్నికలు జరగనున్న మండలాలలో పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి 15వ తేది సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ పూర్తియ్యేవరకు సైలెంట్ పీరియడ్ ప్రారంభం అవుతుందని సభలు , సమావేశాలు,ఇంటింటిప్రచారం, పూర్తిగా నిషేదం అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి మద్యం, డబ్బు, పంపిణి, చేసినా సోషల్ మీడియాలలో ఇతర ప్రసార మాద్యమాలలో వ్యక్తులను గాని,రాజకీయపార్టీలను ,కించపరిచేలా తప్పుడు ప్రచారాలు చేసి ఎన్నికల ప్రశాంతంకు భంగం కలిగిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నిక విధులలో సిబ్బంది చేయవలసినా ,చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది. ఎన్నికల ప్రవర్తన నియమావాళిని ఖచ్చితంగా పాటిస్తూ పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విది నిర్వహణలో ఎవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే సీనియర్ అధికారులకు సమాచారం అందించాలని వ్యక్తిగతంగా ఏలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విదులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విదులు నిర్వహించాలని ఏ వ్యక్తికి ,పార్టీకి మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్స్ రమేష్, ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఆర్ఐ రామారావు, ఎన్నికల విధులకు వెళుతున్న అధికారులు సివిల్, ఆర్మ్డ్, సిబ్బంది తదితరులున్నారు.

## కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల వ్యాప్తంగా నూతన సర్పంచులుగా రాంపూర్ ప్రవీణ్ బిజెపి, కాసింపూర్ రాంచందర్ నాయక్ కాంగ్రెస్, రజక్ పల్లి వోజ్జ కనకరాజు బిఆర్ఎస్, జడ్చెరువు తండా బాబు నాయక్ కాంగ్రెస్, తిప్పనగుల్ల మంగలి పల్లి మంజుల స్వతంత్ర, నస్కల్ నాతి అంజమ్మ కాంగ్రెస్, బచ్చు రాజు పల్లి చిన్నమైన శైలజ బిజెపి, నందిగామ శేరి స్వప్న బిజెపి, కల్వకుంట అందే కొండల్ రెడ్డి బిఆర్ఎస్, నిజాంపేట చల్మేటి నరేందర్ బిజెపి, కే.వెంకటాపూర్ ముత్యాల సరిత కాంగ్రెస్, నార్లపూర్ బత్తుల స్వప్న కాంగ్రెస్ ముందుగానే ఏకగ్రీవమైన గ్రామాలు నందగోకుల్ పాతూరి భాను ప్రసాద్ రెడ్డి, నగరం తండా అంతంపల్లి సుశీల, శౌకత్ పల్లి తండా సునీత గా నియమించబడ్డారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకుపోదామని పేర్కొన్నారు.

## కాట్రియాల ఉపసర్పంచ్‌గా బాబు నాయక్

**ప్రజాపక్షం/రామాయంపేట:**రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ పంచాయతి ఉపసర్పంచుగా బాబు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో సర్పంచుగా స్వతంత్ర అభ్యర్థి కొత్త స్రవంతి రాజేందర్ ఎన్నికయ్యారు. 10వార్డులు ఉన్న కాట్రియాలలో 4వ వార్డు నుండి గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్థి బాబు నాయక్‌ను ఉపసర్పంచుగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ నిదులను సక్రమంగా ఖర్చు చేసేలా చూస్తామన్నారు.

## కాంగ్రెస్ కోవర్టులతోనే సర్పంచు అభ్యర్థి ఓటమి!

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



**ప్రజాపక్షం/రామాయంపేట:**కాంగ్రెస్‌లో ఉన్న కోవర్టుల కారణంగానే సర్పంచు అభ్యర్థి ఓటమి చెందారని రామాయంపేట మండలంలోని కాట్రియాల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాట్రియాల గ్రామ సర్పంచు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అల్లాడి లావణ్య రమేష్ 60 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి చెందారు. గ్రామానికి చెందిన కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ఎంఎస్ఎస్ఓ సభ్యులు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి కాకుండా స్వతంత్ర అభ్యర్థి కొత్త స్రవంతికి ఓట్లు వేయించారని కార్యకర్తలు ఆరోపించారు. సోమవారం సర్పంచు అభ్యర్థి ఓటమిని పున సమీక్షించేందుకు స్థానిక పెద్దమ్మ దేవాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమయంలో కోవర్టులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావులకు పిర్యాదు చేస్తామని తెలిపారు.

## బిఆర్ఎస్ నేత భాస్కర్ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/గజ్వేల్:**బిఆర్ఎస్ నేత, ఉద్యమకారుడు భాస్కర్ మృతి బాధాకరమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోమటిబండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న వంటేరు ప్రతాప్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భాస్కర్ మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో భాస్కర్ అందించిన సేవలను గుర్తు చేస్తూ మంచి నాయకున్ని కోల్పోయినట్లు కంటతడి పెట్టారు. ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని, భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, గజ్వేల్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం పాల్గొన్నారు.

# మిరప సాగు పరిశీలన

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**జాతీయ సుగంధ ద్రవ్యాల సుస్థిర కార్యక్రమం జరిగింది. మండలం లోని వనపర్తి గ్రామంలో, ప్రాజెక్టు రాష్ట్ర కోఆర్డినేటర్ ఉపేందర్ రెడ్డి మిరుప పంటలను పరిశీలించారు. మిరప సాగు చేసే రైతులకు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క రైతు సరిహద్దు పంటలు, సాగు చేసుకుని, జిగురు, అట్టలు, లింగాకర్షణ, బుట్టలు పెట్టుకోవడం వల్ల , రైతు సాగు చేసే మిరప పంటకు, కొంత ఖర్చు తగ్గుతుందని వారు తెలిపారు. మోతాదు మించి ఎరువులను వాడవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడె మల్లేష్, కాలి సత్యనారాయణ, కౌడే భాస్కర్, కౌడే జహంగీర్, గోలి మల్లారెడ్డి, నేలతల్లి కోఆర్డినేటర్, సురేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ఆత్మార్పణం ద్వారా ప్రత్యేక రాష్ట్రం సాధించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, ఆంధ్ర రాష్ట్ర కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగ మూర్తి అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్‌రావు అన్నారు. అమరజీవి వర్ధంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ ఫంక్షన్ హాలులో అధ్యక్షుడు సంద్రు నాగేందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేయగా రాజేశ్వర్‌రావు ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటంలో గాంధీజీతో కలిసి పనిచేశారని, హరిజనోద్ధరణ కార్యక్రమాలంటే ఆయనకు మరీ ప్రీతి అని, అస్పృశ్యత నివారణ, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో అప్పని శంకర్, నాగమల్ల మాధవశంకర్, వెలగందుల భీష్మనాథం, అప్పని రమేశ్, అనుగం సతీష్, సంద్రు సదాశివుడు, అల్లెంకి శ్రీను, సంద్రు నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు ఎంపిటిసి ఇప్పుడు సర్పంచ్‌గా పావని

**ప్రజాపక్షం/సంగెం :**వరంగల్ జిల్లా సంగెం మండలంలోని చింతలపల్లి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొమ్మ పావని ఘన విజయం సాధించారు. గట్టి పోటీ మధ్య జరిగిన ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆమెకు స్పష్టమైన మద్దతు ఇచ్చారు. గెలుపు అనంతరం గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పావని తెలిపారు. బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

# ఎటువంటి సమావేశాలు, సభలు నిర్వహించకూడదు: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 17వ తేదీ మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ ప్రాంతాలలో బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని, ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయితి రాజ్ చట్టం, 2018సెక్షన్ 214 (2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# విజయం బాధ్యతను మరింత పెంచింది

## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

తనపై, తన కుటుంబంపై విమర్శలు చేస్తూ తీవ్ర పద జాలంతో దూషించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల, తనపై ఉన్న నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు ఓటేసి మెజార్టీ సర్పంచ్‌లను గెలిపించారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్‌ఘనపూర్ పట్టణ కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల తాను చేస్తున్న అభివృద్ధి పట్ల నియోజకవర్గ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని దానికి తోడు కాంగ్రెస్ పార్టీ సభ్యులందరు ఎంతో కృషి చేశారని, నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ప్రస్తుతం 143 పంచాయితీలు ఉన్నాయని మొత్తం 100 గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్స్ గెలవడం జరిగిందన్నారు.ఈ గెలుపుతో మా బాధ్యత మరింత పెరిగిందని, బాధ్యత పెరిగింది కాబట్టి ఇంకా జాగ్రత్తగా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కొరకు మరింత పట్టుదలతో పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 102 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా మేనేజర్ రాజు నాయక్



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటైన అమ్మొడి 102 వాహనాన్ని గర్భిణీలు,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మేనేజర్ రాజు నాయక్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా లో అమ్మడి వాహనాలు నిరంతరంగా సేవలందిస్తున్నాయని దీనిని సద్వినియోగం చేసుకుని గర్భిణీలు,బాలింతలు దగ్గరలోని ఆసుపత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందాలని తెలిపారు.ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు పొందడానికి 102 కి కాల్ చేయడం ద్వారా సరైన సమయానికి ఆసుపత్రికి తీసుకెళ్లి వ్యద్య సేవల అనంతరం జాగ్రత్తగా ఇంటికి చేర్చడంలో కీలక పాత్ర వహిస్తున్నాయని తెలిపారు.ప్రసవ అనంతరం తల్లి బిడ్డను సురక్షితంగా ఇంటికి చేర్చడంలో ముందు వరుసలో ఉంటున్నాయని వెల్లడించారు.గర్భిణీ స్త్రీలు తమ వివరాలను వాహన సిబ్బందికి తెలియజేయడంతో సరైన సమయానికి ఆసుపత్రికి తీసుకెళ్లడానికి సహాకారం అందిస్తారని తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యసేవలు తీసుకుని ఇంటికి చేరవచ్చని తెలిపారు.

# గ్రామ పంచాయతీల విజేతలు



**ప్రజాపక్షం / వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో ఆదివారం జరిగిన రెండవ దశ గ్రామపంచాయితీల విజేతలను ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న ఆదివారం రాత్రి విడుదల చేయగా వేలేరు మండలంలోని 12 గ్రామాలలోని సర్పంచ్‌ల వివరాలు గ్రామాలవారిగా 1) వేలేరు మండలకేంద్రంలో స్వతంత్ర అభ్యర్థిగా బిల్ల యాదగిరి ఎన్నిక అనూహ్య పరిణామాలతో రాత్రి పదకొండు గంటల సమయం వరకు నలుగురు సభ్యులు బిల్ల యాదగిరి,ఎండి సద్దాం హుస్సేన్,విజయపురి మల్లికార్జున్,ఇట్టబోయిన భూపతి రాజు లమధ్య హోరాహోరీగా ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో చివరకు బిల్ల యాదగిరిని విజేతగా ప్రకటించగా,మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు 1) శాలపల్లి నుండి కూరపాటి అశోక్,2)లోక్యతండ నుండి మురావత్ సాంబయ్య,3) మద్దెలగూడెం నుండి హనుమకొండ మనోజ్ లు ఎన్నిక కాగా,ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు 1) చింతలతండలో మాలోతు రాజు ,2)బండతండలో మాలోతు అరుణ ఎన్నిక అయ్యారు,మండలంలోని బిఆర్ఎస్ పార్టీ స భ్యులు 1) గొల్లకిష్టంపల్లి నుండి బత్తుల శ్రీనివాస్,2) పీ చర నుండి మరిజె అనిత,3) మల్లికుదుర్ల నుండి జక్కుల మౌనిక యాదవ్,4) సోడశపల్లి నుండి వెన్నం రమాదేవి,5) కమ్మరిపేట నుండి జోడుముంతల కిరణ్,6) గుండ్లసాగర్ నుండి ్ధండి మానసలను ఎన్నుకోవడం జరిగింది.మండలంలో అత్యధికంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారని రాబోయే రోజులలో మళ్లీ కాంగ్రెస్‌కు కష్టకాలమే అంటున్నారు మండల ప్రజలు ఎందుకంటే స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ చూపి ప్రచారం చేసిన ఏఒక్క కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఒక్కరూ గెలవక పోవడం సోచనీయంగా భావిస్తూ మండలప్రజలు బాహాటంగానే చర్చించుకోవడం జరుగుతోంది.

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైనన్స్ కళాశాలలో ఫ్యాకల్టీ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా డాక్టర్ కర్ణాకర్ రావు ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌లుగా డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ఫిరోజ్ బాషా, డాక్టర్ ఎల్. జితేందర్, డాక్టర్ సుచరిత పాల్, డాక్టర్ విజయ్ కుమార్ ఎంపికయ్యారు.కన్వీనర్‌లుగా డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ చందూలాల్, డాక్టర్ సత్య జూలా, డాక్టర్ శ్రీలత, డాక్టర్ ఏ. సతీష్, డాక్టర్ టి. నాగయ్య ఎన్నికయ్యారు. కోకన్వీనర్‌లుగా డాక్టర్ సునీత, డాక్టర్ మౌనిక, డాక్టర్ మయూరి, డాక్టర్ ఏ. రాజ్ కుమార్ ఎంపికయ్యారు. ట్రెజరర్‌లుగా డాక్టర్ సతీష్, డాక్టర్ సురేష్ బాధ్యతలు స్వీకరించారు.ఈసీ సభ్యులుగా డాక్టర్ బి. రాజశేఖర్, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ టి. శేషు, డాక్టర్ మాధ శ్రీనివాస్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ కే. రాజేందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బండి శ్రీనివాస్, డాక్టర్ రాజా కళ్యాణి, డాక్టర్ కోమటి లక్ష్మీ నారాయణ, డాక్టర్ ఓ. మాధవి, డాక్టర్ బిక్కి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మీడియా ఇన్‌చార్జిగా వేదాంతం హరికుమార్‌ను నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కర్ణాకర్ రావు మాట్లాడుతూ కళాశాలలోని అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని, అధ్యాపకుల సంక్షేమం కోసం క్లబ్‌ను మరింత చురుకుగా పనిచేసేలా తీసుకెళ్తానని తెలిపారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**ప్రజాపక్షం/మరిపెడ :**మండల పరిధిలోని గుండెపుడి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో గుండెపూడి గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తానని గ్రామంలో కుంటుబడిన సమస్యలన్నీ తీరుస్తానని గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ పెద్దపులి శ్రీను అన్నారు. ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉండి.. మీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఆయన వెంట ప్రజలుతండా వాసులు కదలివచ్చారు.అభివృద్ధి, సిసిరోడ్లు, వీధిలైట్లు, నీటి సరఫరా, మౌలిక సదుపాయాలతో పాటు గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. తనను ఆదరించి బాల్ గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఏటూరు నాగారం సర్పంచ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ములుగు:**ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన కాకులమర్రి శ్రీలతను జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబును శాలువాతో సన్మానించి లక్ష్మణ్‌బాబు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి నాగేష్, జిల్లా నాయకులు ప్రదీప్ రావ్, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/కొడకండ్ల:** గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మూడో విడుత గ్రామ సర్పంచ్ ఎన్నికల చివరిరోజు సందర్భంగా కొడకండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరింగా కొనసాగింది. ఈ నేపథ్యంలో వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడకండ్ల గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సాగాలంటే ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ దృక్పథాన్ని వివరించడం జరిగింది. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చివరి రోజు కావడంతో ప్రచారంలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల్లో కాంగ్రెస్ అఖండ విజయతాండవం

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లాల్లో పల్లె ల్లో కాంగ్రెస్ అఖండ విజయతాండవ చేసింది. మొదటి దఫా, రెండవ దఫా ఎన్నికలలో కాంగ్రెస్ హవా ఉన్నందున ములుగు జి ల్లాలో పుట్టిన మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ సత్తా చూపింద ని సంతోషం వ్యక్తం చేశారు. వార్డు మెంబర్ల నుండి స ర్పంచ్‌ల వరకు కూడా కాంగ్రెస్ పార్టీ హవా వలన ములుగు జి ల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో సంతోషం నెలకొంది. రాబోయే రోజులలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో కూడా కాం గ్రెస్ పార్టీదే హవా ఉంటుందని ఈ సర్పంచ్ ఎన్నికలలో గ్రామ గ్రామాన ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో గెలిచారు. కాంగ్రెస్ ప్రభు త్వం చేసిన హామీల వలన పల్లెల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి పల్లెలలో సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్లను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు అనుకుంటున్నారు. ఎప్పటికైన కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలు ప్రజలకు తెలిసేలా ఈ ఎన్నికలలో తెలిసిందని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బాధితుడు శ్రీనివాస్ రెడ్డికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రానికి చెందిన టైర్‌ఫంచర్ షాప్ నిర్వాహకులు ఎండి జహంగీర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ గార్డియన్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా సోమవారం ఆయనను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రూ.4వేల ఆర్థికసాయం అందించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లేతాకుల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/రాయపర్తి:**స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మండలంలోని మైలానం గ్రామానికి చెందిన లేతాకుల రత్నాకర్‌రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఈదుల కంటి సుమతి మహేందర్ రెడ్డిలు వారు సభ్యులకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఎన్నికలలో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పరుపాటి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మ భూపాల్‌రెడ్డి, కార్యదర్శి ఈదుల కంటి మహేందర్ రెడ్డి, ల్యాతకుల సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, యాకూబ్ రెడ్డి, చిట్టిరెడ్డి, పరుపాటి రాజేందర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఐరెడ్డి గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి ప్రలోభాల పరుగు!

**ప్రజాపక్షం/నెక్కొండ:**15వ తేదీ సోమవారంతో మూడవ విడత స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసింది. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ఈ ఎన్నికల్లో ప్రచారం ముగియగాను కొందరు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రలోభాల రాజకీయానికి తెరలేపినట్టు తెలుస్తోంది. ఇప్పటికే మండలంలోని చంద్రుగొండ గ్రామంలో ఓ అభ్యర్థి తనకు ఓట్లు వేయాలంటూ ముందస్తుగానే చీరలు పంపిణీ చేసినట్టుగా సమాచారం? ప్రచారం ముగిసిన వేళ ఈ తరహా చర్యలు ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కినట్లేనని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు కాగితాలకే పరిమితమా..?లేదా ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా అన్నది వేచి చూడాల్సిందే. ప్రజల ఓటు విలువను ప్రలోభాలతో కొలవాలనుకునే రాజకీయాలకు చెక్ పెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు కోరుతున్నారు.

# కాశిబుగ్గలో జరిగే ధర్నా, నిరసన కార్యక్రమం



**ప్రజాపక్షం/ వరంగల్ :** కార్మిక భవనం కూల్చివేసి సంవత్సరం కావస్తున్న నేటికి భవనం నిర్మాణం చేపట్టలేదని కోరుతూ నేడు కాశిబుగ్గలో జరిగే ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజేశ్వరరావు,ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోనే అగ్రగామిగా వెలుగొందిన ఆజంజాహి మిల్లు, వరంగల్ జిల్లా ప్రజలకు తలమానికంగా పేరు పొందిన మిల్లులో పదివేల మంది కార్మికులకు జీవనోపాధి కల్పించిన ఆజంజాహి మిల్లు చరిత్రలో మర్చిపోలేనిదన్నారు. ఆజంజాహి మిల్లు కార్మికుల భవన నిర్మాణానికి కార్మికులు, ఐదు రూపాయలు, పది రూపాయలు చందాలు వేసుకొని నిర్మించినటువంటిది కార్మిక భవనంపై కన్నేసిన కాసం ఓం నమశ్శివాయ, నరేష్ రెడ్డిలు తప్పుడు పత్రాలు సృష్టించి, కబ్జా చేసి, కార్మిక భవనాన్ని గత సంవత్సరం 16 డిసెంబర్ 24వ సంవత్సరమున దౌర్జన్యంగా గుండాలను పెట్టి నేల మట్టం చేశారన్నారు. ఆకార్మిక భవనం కూల్చివేసి నేటికి ఒక సంవత్సరం అవుతున్నందున కూలగొట్టిన స్థలములోనే నూతనముగా కార్మిక భవనం నిర్మించాలని కోరుతూ నేడు(మంగళవారం) ఉదయం 10 గంటలకు భారీ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. రేపు జరిగే ధర్నా నిరసన కార్యక్రమములో వరంగల్ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక స్పృహ కలిగిన ప్రతి పౌరుడు నిరసన కార్యక్రమంపాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు పెరుమాండ్ల లక్ష్మ ణ్, ఆజంజాహి మిల్ గ్రూప్ కన్వీనర్ ఆకేన వెంకటేశ్వర్లు, కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ, సముద్రాల పరమేశ్వర్, గుత్తికొండ రవి, కోమాకుల నాగరాజు, బైరి మురళీకృష్ణ రాఘవాచారి, రాకేష్, కోట సతీష్, దోమల భాస్కర్, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సర్వే నిర్వహించి అవగాహన కల్పించాలి

### వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



**ప్రజాపక్షం/ వరంగల్ :** ప్రతి ఇంటిలో సర్వే నిర్వహించి కుష్టి వ్యాధి అవగాహన కల్పించి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తగిన పరీక్షలు, చికిత్సలు అందించాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శిక్షణ పొంది ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కోరారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ శిక్షణ నిర్వహణ అనంతరము సర్వే కి సంబంధించిన మెటీరియల్స్ అందించారు. ఈసందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను కుష్టు నివారణ జిల్లాగా చేయడానికి ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ,ఆరోగ్య పర్యవేక్షకులు, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు గృహ సందర్శన చేసి ఎవరికైనా ఎలాంటి అనుమానిత మచ్చలు ఉన్న వాటిని పరీక్షించి వెంటనే వైద్యాధికారి ద్వారా పరీక్షలు నిర్ధారణ చేసి పరీక్షల ద్వారా నిర్ధారణ చేసి వారికి కావలసిన కుష్టి నివారణ కొరకు మందులు పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపినారు ఈ కార్యక్రమం 18 డిసెంబర్ 2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు నిర్వహిస్తున్నామన్నారు. కుష్టి వ్యాధి సాధారణంగా అన్ని వ్యాధులు లెక్కనే వచ్చే వ్యాధి దీనిని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తగిన చికిత్సలు తీసుకుంటే నయమవుతుందన్నారు. కావున వైద్య ఆరోగ్యశాఖ సూచనల మేరకు తగులు చికిత్సలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డీపీఎంఓ లు అనుపమ, వెంకన్న, జయరాజ్, నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# హమాలీలకు ప్రత్యామ్నాయం చూపని ప్రభుత్వం

### నిషేధాలే ఆదేశాలు!



**ప్రజాపక్షం/నెక్కొండ:**దేశవ్యాప్తంగా ఎరువుల బస్తాలు, పప్పు దినుసులు, బియ్యం బస్తాలపై ఉక్సులు వాడకూడదంటు ప్రభుత్వాలు పెద్ద పెద్ద ఆదేశాలు ముద్రించాయి. కానీ ఉక్స్ వాడకపోతే ఎలా మోయాలి? అనే కనీస ఆలోచన మాత్రం పాలకులకు రాలేదు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో హమాలీల పరిస్థితి దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. రోజుకు వందల బస్తాలు మోయాల్సిన కార్మికులకు ప్రభుత్వం చెప్పే ప్రత్యామ్నాయ వర్గాలు జీవో. యంత్రాలివ్వలేదు, మద్దతు ఇవ్వలేదు, శిక్షణ ఇవ్వలేదు..చివరికి ఒక్క చక్కాల ట్రాలీ కూడా చూపించలేదు. ఫలితంగా నిషేధించిన ఉక్సులే హెచ్చరికలు ఉన్న బస్తాలే బాధ్యత లేని ప్రభుత్వాలే! ఉక్స్ వాడొద్దు అంటారు..చేతులతో మోయమంటారా? భుజాలతో నెట్టమంటారా? అని హమాలీలు ప్రశ్నిస్తున్నారు. బస్తాలపై బొమ్మలు వేయడంలో చూపిన శ్రద్ధ, హమాలీల జీవితాలపై మాత్రం చూపలేదన్నది చేదు నిజం. కార్మిక భద్రత పేరుతో ఆదేశాలు..కానీ అమలులో కళ్లముందే కష్టా! ఇలాంటి నిర్ణయాలు తీసుకునే అధికారులు ఒక్కరోజైనా హమాలీలా బస్తా మోసి చూస్తే గాని, ఈ నిబంధనల అర్థం తెలిసిరాదని ప్రజాపక్షం వ్యాఖ్యానిస్తుంది. నిషేధాలు కాదు.. పరిష్కారాలు కావాలని, లేనిపక్షంలో ఇవన్నీ కాగితాలకే పరిమితమయ్యే ఉత్తర్వులేనన్నారు.

# తునికి నల్లపోచమ్మ మొక్కు తీర్చుకోవడానికి పాద యాత్ర

**ప్రజాపక్షం/హత్నూర:**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి కొట్టంల వెంకటేష్ సర్పంచ్‌గా గెలవడంతో మొక్కు తీర్చుకోవడానికి సోమవారం తునికి అమ్మవారి దర్శనానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాద యాత్రగా వెళ్లారు. ఈ సందర్బంగా తునికి నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కాసాల గ్రామ నూతన సర్పంచ్ వెంటేశ్ రవి ,సర్పంచ్ గంపల కిష్టయ్య, మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో సర్పంచ్‌గా గెలిచాం అన్నారు. అదే స్ఫూర్తితో గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తా అన్నారు. నా మీద నమ్మకంతో కాసాల గ్రామ ప్రజలకు మరొక సారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ,ఉప సర్పంచ్, గంపల కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కటిక దేవేందర్ ,పూసల గణేష్, గౌడ్, వడ్ల సత్యనారాయణ, పూసల స్వామి గౌడ్, ఆడ సత్యనారాయణ, కోటంల సురేష్ యాతకాని బిక్షపతిపాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కొల్చారం:**మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి 765 డిపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని నిర్లక్ష్యంగా అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఏడుపాయల టి జంక్షన్ వద్ద సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మల్కాజిగిరి జిల్లా దుండిగల్ దొమ్మర పోచంపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి 42 కొల్చారం మండల పరిధిలోని చిన్న గణపురం ఐఎంఎల్ డిపోలో హమాలి పని చేస్తుంటాడు రోజువారి లాగే సోమవారం ఉదయం ఇంటి నుండి బస్సులో వచ్చిన శ్రీధర్ రెడ్డి పోతంశెట్టిపల్లి చౌరస్తా బస్ స్టాప్ లో బస్సు దిగి ఏడుపాయల టీ జంక్షన్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా టీజీ 35 6202 నంబర్ గల కారు అతివేగంగా శ్రీధర్ రెడ్డిని వెనకాల నుండి ఢీకొట్టడంతో తీవ్ర గాయలయ్యాయి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై అహమ్మద్ మోహినుద్దీన్ తెలిపారు. మృతుని భార్య పెద్దిరెడ్డి వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## సెయింట్ ఆమెన్ విద్యార్థుల స్టేట్ లెవెల్ ప్రతిభ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్ విద్యార్థులు అబాకస్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ చూపడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ కాజీపేటలో విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన అబాకస్ స్కిల్ కరికులం పోటీలలో పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించడంతో పాటు నాలుగవ తరగతికి చెందిన జి రిత్విక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం, ఐదవ తరగతికి చెందిన బి సిరి స్టార్ ఛాంపియన్ గెలుచుకోవడం జరిగిందని అన్నారు. కోడం శ్రీధర్ మాట్లాడుతూ డిసెంబర్ నెల చివరి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్తాయికి పాఠశాల విద్యార్థులు తప్పక ఎంపిక అవుతారని ఆశించారు. ఈ కార్యక్రమంలో అబాకస్ ఉపాధ్యాయినిలు కె లక్ష్మి , ప్రసన్న, ఎం దివ్య, ఏ కవిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న మోగ్లీ చిత్రం యూనిట్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సోమవారం మధ్యాహ్నం ఇటీవలే విడుదలయిన మోగ్లీ చిత్రం హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి మడోల్కర్, చిత్రం యూనిట్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్బంగా రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్లు చిత్రం పెద్ద హిట్ కావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయన స్నపన మండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తానుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్‌రెడ్డి, మోతుకూరి మయూరి, రామేశ్వర్‌రావు, గౌండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, పర్యవేక్షకులు క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## 31నుండి సిఐటియు జాతీయ మహాసభలు

**ప్రజాపక్షం/పరకాల :** దేశంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే వేగుచుక్క సిఐటియు అని, డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయని,వాటి జయప్రదం చేయాలని హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి కోరారు. సోమవారం మహాసభల జయప్రదం సూచికగా పరకాలలో సిఐటియు జెండాను దుప్పటి రాజయ్య ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పైన పోరాడే పోరాటాల వేగుచుక్క సిఐటియు అని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని, దాని మౌలిక సూత్రాలైన లౌకిక, సామ్యవాదాలను తొలగించి కుల, మత వైశ్యామ్యాలు సృష్టించి ప్రజల మధ్య చీలిక తీసుకొస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ విధానాల పైన ఈ మహాసభలో చర్చించి కార్మిక హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నట్లు చక్రపాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొచ్చు ఆఆదామ్, టికాల రమేష్, భద్రయ్య, సాంబయ్య, వెంకట్, సామేలు, మొగిలి, వేణు, భయ్యా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాం(గ్రెస్ అభ్యరిగ్ధా హసీనా బానో అక్బర్ ఖాన్

## జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్



**ప్రజాపక్షం/మహాదేవపూర్;** రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ మద్దతును సర్పంచ్ అభ్యర్థి హసీనా బానో అక్బర్ ఖాన్ కు అందించారని జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అన్నారు. సోమవారం ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతీ సారి ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిందని అన్నారు.గ్రామ పంచాయితీ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థులమని ఇద్దరు నాయకులు ప్రచారం చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ హసీనా బానో అక్బర్ ఖాన్ ను ప్రకటించిందని ప్రజలు గ్రామ సర్పంచ్ గా హసీనా బానో అక్బర్ ఖాన్ ను గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు.అనంతరం జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని,మహాదేవపూర్‌లో ఆధునిక గ్రంధాలయ ఏర్పాటుకు తన సహకారం ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్య పథకం ద్వారా అనేక కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందుతున్నాయని అన్నారు.అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణ మాఫి అమలు చేసి వేలాది రైతు కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించిందని అన్నారు.ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమని అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొచ్చాయని అన్నారు.ఫ్రీ బస్సు సౌకర్యం దా ్వరా మహిళలు,విద్యార్థులు ,పేద వర్గాలు విద్య, వైద్యం ,ఉ ద్యోగానికి సులభంగా చేరుకో గలుగుతున్నారని అన్నా రు

**ప్రజలే నా నిజమైన బలం**

గ్రామ ప్రజలే నా నిజమైన బలం అని అక్బర్ ఖాన్ అన్నారు. గతంలో మహాదేవపూర్ సర్పంచ్‌గా పని చేసిన కాలంలో గ్రామ ప్రజలకు కుల,మత వర్గ బేధం లేకుండా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కుటుంబ సభ్యులుగా భావించి పని చేసానని అన్నారు.ప్రజా సేవే లక్ష్యంగా గ్రామ హితం కోసం నిర్ణయాలు తీసుకున్నానని గుర్తు చేసారు.ప్రత్యర్థులు తనపై ఎన్ని కుట్రలు చేసినా మహాదేవపూర్ ప్రజలు తనను అర్థం చేసుకుని ఆశీర్వదించి అండగా ఉన్నారని,ఉంటారని నా గ్రామప్రజలు తన వెన్నంటి ఉన్నంత కాలం తనకు ఎలాంటి భయం లేదని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో,గ్రామ పెద్దల సలహాలు సూచనలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేస్తానని అన్నారు.

# 20,21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** ఈ నెల 20, 21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంఘం గోల్డెన్ జూబ్లీ వేడుకలు హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోవీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్1976న హన్మకొండ టౌన్ హాల్ లో అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ సమర్ జిత్ రే చేతుల మీదుగా ఆరంభించబడిందని,ఫౌండర్ అధ్యక్షులుగా పరమేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా జయప్రకాశ్, కోశాధికారిగా ఆరోగ్యం నియమితులయ్యారని తెలిపారు. అప్పటి ఫోటోగ్రఫీ ముడిసరుకులు కొరత ఉన్నప్పుడు హిందుస్తాన్ ఫోటో ఫిల్మ్ డిపో నుండి రేషన్ పద్ధతిలో ఫోటోగ్రాఫర్లకు పేపర్, రీల్స్, కెమికల్స్ ఇప్పించబడిందని,అప్పటి కార్మికశాఖ మంత్రి బి. వెంటస్వామిని ఆహ్వానించి జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆనాటి నుండి వరంగల్ వచ్చిన ప్రతి కలెక్టర్ కు తమ నమస్యలు కమ్యూనిటీ హాల్ గురించి జోహరి, ఏపీవిఎన్ శర్మ, సంకజద్వేవేది, బి వెంకటేశం, రాజేంద్రానింజే, ప్రభాకర్ రెడ్డి, రాంగోపాల్ లకు, అలాగే స్థానిక శాసన సభ్యులకు, మంత్రులకు సమస్యలు వివరించామన్నారు. 2002 లో తాము కార్యవర్గంగా వచ్చి సామాజిక కార్యక్రమాలు అయిన బ్లడ్ డొనేషన్, ఐ చెకప్, హరిత హారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు తమ సంఘంలో 1900 మంది శాశ్వత సభ్యులు ఉన్నారని, చేరిన ఏ సభ్యుడు అయినా మృతి చెందితే తక్షణమే రూ. 60,000లు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర సంఘం ఏర్పాటుచేసిన కుటుంబ భరోసా స్కీమ్ లో రాష్ట్ర వ్యాపితంగా ఉన్న 33 జిల్లాల నుండి 18000 మందిని చేర్పించినామని,ఏ సభ్యుడైనా మృతి చెందితే 1,70,000 రూపాయలు అందిస్తుందన్నారు. ఈ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా మహిళలకు షటిల్, క్యారం, మూజికల్ చైర్, మగ వారికి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసామని, ఆల్ ఇండియా ఫోటో కాంటెస్ట్ పెట్టామని, మన జిల్లాలోని సభ్యులకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంపిటిషన్ పెట్టామని తెలిపారు.ఈనెల 20,21వ తేది లలో కాళోజీ కళాక్షేత్రం హన్మకొండ లో జరుగు గోల్డెన్ జూబ్లీ వేడుకలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటిలను,రాష్ట్ర కమిటి, సౌత్ ఇండియా కమిటిలకు ఆహ్వానం పంపామని, ఉమ్మడి వరంగల్ జిల్లా లోని శాశ్వత సభ్యులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. జిల్లా కార్యదర్శి పెరుమాండ్ల దయాకర్, కోశాధికారి వెన్నం సత్యనారాయణ, వాసుదేవ రావు, సూరిబాబు, రమేష్, దిలీప్, సర్వేశ్వర్, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# బాకీ కార్డుపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి

## ప్రజల పక్షాన పోరాడేది బిఆర్ఎస్

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**బాకీ కార్డుపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజల పక్షాన పోరాడేది బిఆర్ఎస్ పారీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు.సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కేదారి గీతా బాయి తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్తులకే పట్టం కట్టారని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల సమయం వృధా చేసిందని అన్నారు.రాబోవు రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది బిఆర్ఎస్ సర్పంచ్‌లేనని అన్నారు.మహాదేవపూర్ అభివృద్ధి కేవలం గీతా బాయితోనే సాధ్యమని సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తి కలిగిన గీతా బాయికు ప్రాంత అభివృద్ధిపై ఎంతో పట్టు ఉందని అన్నారు.ఆమెసర్పంచ్ ఐతే ఎవరితో పని ఉండదని మహిళలు సర్పంచ్‌లు ఐతే వారి కుటుంబ సభ్యులే ఎక్కువగా రాజకీయాలు చేస్తుంటారని కాని గీతాబాయి మాత్రం అలా కాదని కార్యచరణతో ముందుకు వచ్చిందని వివరించారు.ఓట్లు వేసి గెలిపించిన వారు ఎలాంటి పనులు చేయడం లేదని వనరులు ఉన్నా ఈ ప్రాంతానికి ఎలాంటి ఫ్యాక్టరీలు తేవడం లేదని అన్నారు.గ్రామంలో ఇద్దరు అభ్యర్థులను పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.గీతా బాయి గెలుపుతో గ్రామానికి మంచి రోజులు వస్తాయని అన్నారు.మెనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయని వారు ఇప్పుడు ప్రజలకు ఎం చేస్తారని ప్రశ్నించారు.ఆనాడు చిన్న కాళేశ్వరం పనుల ప్రారంభించి రోడ్లపైనే పైపులు వదిలేసారని అన్నారు.మళ్లీ కమీషన్ల కోసం చిన్న కాళేశ్వరం పనులు మొదలు పెట్టారని రోపించారు.గ్రామాభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి కేదారి గీతా బాయి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,నాయకులు పాల్గొన్నారు.


# వైభవంగా చాదర్ ప్రదర్శన




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ఉర్సులోని మాషుక్ రబ్బాని దర్గాలో గిలాప్ ఉత్సవం శుక్రవారం డిసెంబర్ 19 న ప్రారంభం అవుతుందని నవీద్ బాబా ఒక ప్రకటనలో తెలిపారు. హజ్రత్ ఖాజా మొయిన్ ఉద్దీన్ హాసన్ సంజరి చేట్ గరీబ్ నవాజ్ గిలాప్ ముబాకర్ నమాజ్ జుమ్మ అనంతరం ఉర్సు దర్గా నుంచి రాత్రి కార్యక్రమం చేపట్టారని, ఈ మేరకు చాదర్ ప్రదర్శన ఉర్సు జాగీర్ రంగశాయి పేట, శంభునిపేట మీదుగా షేక్ జాకీర్ ఇంటి వద్దకు చేరుకుందని, ఈ సందర్భంగా ఆజ్మీర్ దర్గాకు తీసుకువెళ్లే చాదర్ కు స్థానికులు పెద్ద సంఖ్యలో కానుకలు అందజేశారని తెలిపారు. ఆ తర్వాత పాతియా నిర్వహించి భక్తులకు ప్రసాదం అం దజేయడం జరిగిందని, నవీద్ బాబా, బషీరొద్దీన్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారని తెలిపారు.

# విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

## కాలి బూడిదైన రూ.75,000 నగదు, బంగారు ఆభరణాలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన సంఘటన భూ పాలపల్లి మండలం గొల్ల బుద్దారం గ్రామంలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకురాలు లోకలవేణి నవనీత కు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు కాలి బూడిదైంది. ఇంటిలో బీరువాలో ఉన్న రూపాయలు 75 వేల తో పా టు విలువైన బంగారు ఆభరణాలు కాలి బూడిద అయ్యాయి. ఇంటిలో నూతనంగా నిర్మించే ఇంటికి సంబంధించిన దర్వాజాలు కిటికీలు, దెకోళం మంచాలు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. వస్తువులు బియ్యం బట్టలు, రూ.75000 పూర్తిగా కాలి బూడిద అయినట్లు ఆమె తెలిపారు. బీరువాలోఇంటిలో ఉన్న వస్తువులు బియ్యం బట్టలు, డబ్బులు రూ.75000 పూర్తిగా కాలి బూడిద అయి పోయయాని బాధితురాలు బోరునవిలపిస్తుంది. గత ఏడు సంవత్సరాల క్రితం బాధితు రాలు భర్త రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ప్రతి రోజు కూలి పని చేసుకుంటూ ముగ్గురు పిల్లలను చదివించుకున్నటువంటి బీద నిరుపేద మహిళ కు నష్టం జరగడంతో ప్ర భుత్వం తరపున తనను ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంటుంది.

# కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు బయటపడేది లేదు

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** అధికారంలో ఉన్నామని విర్రవీగుతున్న కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని,వారి మోసాలే ఆ పార్టీని పతనం చేస్తాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్,వార్డు సభ్యుల గెలిపించాలని కోరారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకుల ఆ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయకంటే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆపేస్తామని ప్రజలను బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు.ఓట్ల కోసం,ఓటమి భయంతోనే ఇంత నీచమైన చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు.గత పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు ఇలాంటి సంఘటనలకు తావులేదన్నారు.అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పల్లెలను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పల్లెలు ఎలా ఉన్నాయో తేడా గమనించాలన్నారు.కనీసం గ్రామాలలో చెత్త తీసిన వారు లేరన్నారు.గ్రామ పంచాయతీ ట్రాక్టర్లో డీజిల్ పోసే దిక్కులేదనారు.నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఉండలేని స్థితిలో ఉన్నారు.మళ్ళీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ కి బుద్ధిచప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నా రు.

**పెద్దాపూర్‌లో గులాబి జెండా ఎగరాలి..చల్లా ధర్మారెడ్డి**

పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వేల్పుల సురేష్ గెలుపుకోసం గ్రామంలో సోమవారం ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుల సురేష్ గెలుపుకోసం ప్రతీకార్యకర్త కృషిచేసి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ సన్నాహక సమావేశంలో పాల్గొన్న చల్లా**

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేముల నవీన్ గారి గెలుపుకోసం ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి: ఎస్పి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అదికారులు,సిబ్బందికి పలు సూచనలు చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని,ఎన్నికల్లో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు.అనంతరం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ సూర్యనారాయణ,సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై పవన్ కుమార్,రెండవ ఎస్సై సాయి శశాంక్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మూడో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన్త ఏర్పాట్లు

జిల్లా ఎస్‌పి సిరిశెట్టి సంకీర్త్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఈ నెల 17న జరగనున్న మూడో విడత ఎన్నికల నిర్వహణకు కాటారం సబ్ డివిజన్‌లోని మహాదేవపూర్, కొయ్యూరు, కాటారం, ముత్తారం మండలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మంగళవారం సైలెంట్ పీరియడ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం,లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందన్నారు.పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడటం నిషేధమన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లకు వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై,మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎన్నికల విధులకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఇవి చట్టబద్ధమైన బాధ్యతలని 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 2వ దశ జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన 73 మంది పిఓ, ఓపిఓలకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్నికల విధులకు హాజరు కాకపోవడం తీవ్రంగా పరిగణించబడుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోలింగ్ సమయంలో విధులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఎందుకు ఎన్నికల సంగం నిబంధనలు మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 17వ తేదీన జరగనున్న 3వ దశ ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## పేదింటి ఆడబిడ్డలకు పుస్తె మట్టెలు

ప్రజాపక్షం/మహాదేవపూర్; సర్పంచ్ గా గెలిపిస్తే పేదింటి ఆడబిడ్డలకు వివాహ సమయంలో పుస్తె,మట్టెలతో పాటు వివాహ ఖర్చులకు సంబందించి సహాయ సహకారాలు అందిస్తానని సర్పంచ్ అభ్యర్థి గుడాల అరుణ శ్రీనివాస్ అన్నారు.సోమవార మండలకేంద్రంలోని వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాదేవపూర్ సర్పంచ్‌గా గెలిచిన నాటి నుండి పేద ఆడబిడ్డలకు వివాహాల్లో వివాహ ఖర్చులకు సహాయ సహకారాలు అందిస్తాని అన్నారు. గతంలో జడ్పిటీసీగా ఆదరించారని ప్రస్తుతం సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలోఇ ప్రధాన సమస్యలు పరిశ్కరిస్తానని,గ్రామ ప్రజలకు నిస్వర్థంగా సేవ చేస్తానని అన్నారు.ఓటర్లు బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## దుర్గం రమణయ్యపై దాడిని ఖండిస్తున్నాం

ఎడిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాస్



**ప్రజాపక్షం/మంగపేట:**మండలం కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ ఎస్సి కమ్యూనిటీ భవనంలో సోమవారం తెలంగాణ దళిత సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఏడిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో దళితుల పై అనేక రూపాలలో దాడులు జరుగుతున్నా దాడులకు పాల్పడిన వారిని పట్టుకొని శిక్షించడంలో ప్రభుత్వం విఫలమైంది అని హేద్దేవా చేశారు మొన్నటికి మొన్న మొదటి విడత తాడ్వాయి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలిస్తే జిర్నించు కోలేక కొంత మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏడిఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య దళిత నేతకాని నాయకుని పై విపక్షణ రహింతగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసి రమణయ్య ఇంటి వద్దా గడ్డికి నిప్పు పెట్టడం గేదలు మృతి చెందడం గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో భయందొనలకు గురి చేసాయి. ఈ దాడులు సంఘటనను దళిత సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాగే ఎక్కడ ఎన్నికలు జరిగిన అగ్రవర్ణాలకు అధికార పార్టీ నాయకలకు కనపడేది నష్ట పోయేది బలి అయ్యేది దాడులు జరిగేది పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన మా దళిత జాతి బిడ్డల మీదనే మేము ఏం పాపం చేసాము అధికార పార్టీ నాయకులకు సన్నాయి నొక్కులు నొక్కాక పోవడమే ఈ దాడులకు కారణమా ఖాభద్దార్ అధికార పార్టీ నాయకులారా దుర్గం రమణయ్య పై దాడి చేసిన వారిని పట్టుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి లేకుంటే దళిత సంఘాలు ఒక్కటై దాడికి పాల్పడిన నాయకుల ఇంటిని ముట్టడిస్తామని అలాగే రోడ్లపై ముకుమ్మడిగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని, తెలంగాణ దళిత సంఘాల తరుపున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ నేతకాని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూసల నర్సింహారావు, మాల మహానాడు మండల అధ్యక్షులు మంచాల నాగేంద్రబాబు, ఏంఅర్పిఎస్ జిల్లా నాయకులు గాజర్ల రాజు కూకట్ల శ్రీనివాస్ రావుల శేషి పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం దేవరుప్పులలో కాంగ్రెస్ పార్టి అభ్యర్థి జక్కుల గంగరాజు గెలుపుకోసం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ పంచాయితి కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే దేవరుప్పులను అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కెటాయించిన ఫుట్‌బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పలయ్య, నాయకులు వెంకన్న, యాక స్వామి, రమేష్, పాండుకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రాచీన శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే...**

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న బాషిపాక బిక్షపతిక మద్దతుగా గ్రామానికి విచ్చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి గ్రామంలోని ప్రాచీన శివాలయాన్ని సందర్శించారు. శివాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ హైస్కూల్‌లో మాక్ పోలింగ్

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/కాటారం:** విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై విలువలు పెంపొందించడంతో పాటు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో మండలకేంద్రంలోని ఆరద్శ హైస్కూల్ లో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే అభ్యర్థులు,పోలింగ్ అధికారుల,ఓటర్లుగా వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు,ఓటర్ గుర్తింపు ప్రక్రియ,ఓటింగ్ గదులు, వంటి అంశాలను ప్రదర్శించిఓటింగ్ విధానాన్ని సులభంగా అర్థమయ్యేలా వివరించారు.ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో 17 న జరగ నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. స్కూల్ చైర్మెన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు మక్కు ఎంత ముఖ్యమో ఎన్నికల ప్రక్రియ ఎలా జరుగుతుందో స్పష్టంగా అవగాహన పొందుతున్నారని అన్నారు.భవిశ్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయన పేర్కొన్నారుఈ కార్యకరమంలో పాఠవాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు,ప్రిన్సినల్ జనగామ కృషితపాల్గొన్నారు.

## నోటుకు ఓటు కాదు ఆత్మ గౌరవంతో ఓటు వేయండి

ప్రభుత్వ పాధ్యాయుడు మడ్క మధు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** నోటుకు ఓటు కాకుండా అత్మ గౌరవంతో ఓటు వేయాలని పాద్యాయుడు మడ్క మధు పిలుపునిచ్చారు.ఈ నెల 17న జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్ ఓటర్లను సూచించారు.గ్రామ సర్పంచ్‌గా,వార్డు సభ్యులుగా గ్రామస్థులే కావడంతో మనలో ఒకరిగా గ్రామాభివృద్ధి చేయడానికి ముందుకు వస్తున్న క్రమంలో ఓట్లను డబ్బులతో ముడి పెట్టకుండా స్వచ్ఛందంగా ఓటు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.అభివృద్ధికి తోడ్పడాలనే సంకల్పానికి డబ్బులతో తమ ఓటును అమ్ముకోవద్దని తెలిపారు.గతంలో ఓటర్లు డబ్బులు తీసుకోవడంతో ఓడిపోయిన అభ్యర్థుల కుటుంబాలు వీధిన పడడం చూసామని ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సూచించారు.డబ్బులకు ఆశపడి ఐదేళ్లు అభివృద్దిని అడగడంలో ఆత్మాభిమాఆన్ని చంపుకోవద్దని ప్రలోభాలకు లొంగకుండా గ్రామంలోని సమస్యల పరిశ్కారం,ప్రభుత్వ పథకాలను అందుకోవడంలో బాధలు అనుభవించవద్దని సూచించారు.ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోని చెరుపల్లిలోని అయ్యప్ప స్వాములు సోమవారం మండల దీక్షను పూర్తి చేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు స్థానిక శ్రీ కోదండ రామాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. 41 రోజుల పాటు మండల దీక్షలో నియమ, నిష్టలతో కఠిన దీక్షలు చేసిన స్వాములు తమ కుటీరంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పూజలు నిర్వహించిన అయ్యప్పలు సోమవారం ఉదయం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా 21మదికి ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు కుటీరం గురుస్వామి అచ్చె రవి స్వామి పర్యవేక్షణలో వరంగల్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తనయుడు గణపతి శర్మ గురుస్వామి చేతులు మీదుగా అయ్యప్ప మాలదారులకు ఇరుముడులు కట్టారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు, మిత్రులతో ఆలయం ప్రాంగణ అధ్యాత్మిక శోభతో కోలాహలంగా మారింది. అనంతరం అయ్యప్ప స్వాములు గ్రామం పురవీధుల్లో నగర సంకీర్తన చేసి అనంతరం కేరళలోని శబరిమల యాత్రకై బయలుదేరారు.